# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 25-01-2025** **సమయం : 2.30 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **రేపు గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలను ఉద్దేశించి ఈరోజు ప్రసంగిస్తారు.**
2. **కృత్రిమ మేధ, గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులే లక్ష్యంగా దావోస్ సదస్సులో పాల్గొన్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.**
3. **పీ-4 విధానంలో ఏర్పాటు చేసే వైద్య కళాశాలల్లో కొన్ని ప్రవేశాలను కన్వీనర్ కోటా విధానంలోనూ భర్తీ చేస్తామని మంత్రి సత్యకుమార్ వెల్లడించారు.**
4. **రానున్న 5 సంవత్సారాలలో అర్హులైన వారందరికీ గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి అన్నారు.**
5. **రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.**

==============================

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటర్లు, ఎన్నికల సంఘం ముఖ్య భూమిక పోషిస్తున్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. ఢిల్లీలో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా ఎన్నికల నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు రాష్ట్రపతి పురస్కారాలను అందజేశారు. అనంతరం ద్రౌపది ముర్ము ప్రసంగిస్తూ,

వాయిస్ .. 40 సెకన్లు

---------------------------

రేపు గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలను ఉద్దేశించి ఈరోజు ప్రసంగిస్తారు. ఆకాశవాణి, దూరదర్శన్ అన్ని ఛానెళ్లలో రాత్రి 7 గంటల నుండి హిందీ ప్రసంగం ప్రసారం అవుతుంది, తర్వాత ఆంగ్లంలో ప్రసారం అవుతుంది. అనంతరం దూరదర్శన్ ప్రాంతీయ భాషలలో అనువాదం ప్రసారమవుతుంది. ఆకాశవాణిలో ఈ అనువాదం రాత్రి 9 గంటల 30 నిమిషాల నుండి ప్రసారమవుతుంది.

---------------------------

కృత్రిమ మేధ, గ్రీన్ హైడ్రోజన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులే లక్ష్యంగా దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొన్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో దావోస్ పర్యటనపై ముఖ్యమంత్రి ఈరోజు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

..వాయిస్... 33 సెకన్లు

---

ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యం -పీ-4 విధానంలోనూ ఏర్పాటు చేసే వైద్య కళాశాలల్లో కొన్ని ప్రవేశాలను కన్వీనర్ కోటా విధానంలో భర్తీ చేస్తామని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ చెప్పారు. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిన్న జరిగిన వారధి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.

---

రానున్న 5 సంవత్సరాలలో అర్హులైన వారందరికీ గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థ సారధి అన్నారు. పల్నాడు జిల్లా ఉప్పలపాడు గ్రామంలో అర్బన్ హౌసింగ్ లే అవుట్‌లో ఏర్పాటు చేసిన లబ్ధిదారుల అవగాహన సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. 2026 నాటికి చేపట్టిన గృహ నిర్మాణ లక్ష్యాలు పూర్తి చేయనున్నామని మంత్రి పేర్కొంటూ,

వాయిస్ .. 40 సెకన్లు

---

ఈరోజు జాతీయ పర్యాటక దినోత్సవం నిర్వహిస్తున్నారు. భారత ఆర్థిక వ్యవస్థలో పర్యాటకరంగం పోషిస్తున్న కీలకపాత్రను తెలియజేసే ఉద్దేశ్యంతో ప్రతి ఏటా జనవరి 25వ తేదీన కేంద్ర పర్యాటక శాఖ ఈ కార్యక్రమం నిర్వహిస్తోంది. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా ఉన్న భారతదేశంలో వివిధ ప్రాంతాల సంస్కృతీ సంప్రదాయాలు, చారిత్రక వైభవం చాటి చెప్పేందుకు, సాంస్కృతిక శాఖ అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోంది.

---

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ఈరోజు తన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఢిల్లీలో ఉపరాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్‌ను కలిసి ఆయన తన రాజీనామా పత్రం సమర్పించారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ..

..వాయిస్...31 సెకన్లు

కాగా రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా నిన్న వెల్లడించారు.

---

గిరిజన ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం.శ్రీభరత్ తెలిపారు. విజయనగరం జిల్లా శృంగవరపుకోటలోని గిరిజన ప్రాంతాలకు 11 కోట్ల రూపాయల వ్యయంతో రెండు రహదారుల నిర్మాణానికి ఆయన నిన్న శంకుస్థాపన చేశారు. అనంతరం భరత్ మాట్లాడుతూ, ఉపాధిహామీ పథకం నిధులతో రహదారి పనులను ఉగాది నాటికి పూర్తి చేస్తామని తెలిపారు.

---

నంద్యాల పట్టణ అభివృద్ధికి  ప్రణాళికలు రూపొందిస్తున్నామని మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి ఫరూక్ తెలిపారు.  నంద్యాలలో రహదారి,  డ్రైనేజీ పనులకు మంత్రి నిన్న భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,  పట్టణ సుందరీకరణ, సమస్యల పరిష్కారం కోసం అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. నంద్యాలను శాటిలైట్ టౌన్‌గా తయారు చేయాలనే లక్ష్యంతో  నందమూరి నగర్‌లో, ఎన్‌జీవో కాలనీలో స్థలం కేటాయించామని  మంత్రి తెలిపారు.

---------------------------

రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. ఇందులో భాగంగా అనంతపురం, శ్రీకాకుళం, చిత్తూరు, తిరుపతి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలలో నిర్వహించిన ఓటర్ దినోత్సవ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో ఓటర్ ప్రతిజ్ఞను చేయించారు ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో నిర్వహించిన ఓటర్ల దినోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి లక్ష్మి శ  మాట్లాడుతూ,

వాయిస్ (36  సెకన్లు)

---------------------------

పార్వతీపురం మన్యం జిల్లాలో వచ్చే నెల 10వ తేదీ నుంచి 12వ తేదీ వరకు  బోదకాలు వ్యాధి  నివారణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. పార్వతీపురం కలెక్టర్  కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో  జిల్లా సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని బలిజపేట మండలంలో బోదకాలు వ్యాధి కేసులు ఎక్కువగా ఉన్నట్లు తేలిందని అన్నారు. అందులో భాగంగా జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ కార్యక్రమం కింద డీఈసీ, ఆల్బెండ్జోల్ మాత్రలు పంపిణీ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంపై ప్రజలందరికీ తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించి, ఈ కార్యక్రమాన్ని  విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

=====================